RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 01 సంచిక - 350 పేజీలు - 05 వెల - 05/- ఆదివారం 01 సెప్టెంబర్ 2024

# వరదలతో అప్రమత్తం

- తక్షణ సాయం కోసం జిల్లాకు 3కోట్లు విడుదల
- భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో 8 మంది మృతి
- అధికారులతో వరుస సమీక్షలు నిర్వహణ
- అప్రమత్తం చేసిన సిఎం చంద్రబాబు



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 31: తీవ్ర వర్షాలు, తుఫాన్ ప్రభావంతో అప్రమత్తంగా ఉండాలని సిఎం చంద్రబాబు కలెక్టర్లను మెచ్చరించారు. తక్షణ సహాయక చర్యలకు జిల్లాకు రూ.3కోట్ల చొప్పున విడుదల చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ఉదయం నుంచి నిరంతరం సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకొని వర్షాల ప్రాంతాల్లో పరిస్థితులు, సహాయక చర్యలపై సమీక్షించారు. సీఎస్, డీజీపీ, మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలతో సాయంత్రం మరోసారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు

మిగతా 2లో



## ప్రమాద ఘటనలపై విచారం వ్యక్తం చేసిన వైఎస్ జగన్.!

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి ఆగస్టు 31:
ప్రమాద ఘటనలపై స్పందించిన వైఎస్ జగన్
ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో కుండపోత వర్షాలతో ప్రజలు వణికిపోతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది ప్రాణాలు కోల్పోవడంపై వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు జగన్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## అప్రమత్తంగా ఉండాలి

**భారీ వర్షాల నేపథ్యంలో పలు సూచనలు చేసిన నారా లోకేశ్**

**అలర్ట్ మెసేజ్ లు గమనిస్తూ తగిన రక్షణ చర్యలు తీసుకోవాలన్న లోకేశ్**

**వరద ప్రభావిత ప్రాంతాల్లో బయటకు రాకపోవడమే మంచిదని సూచన**



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 31: ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు మంత్రి నారా లోకేశ్ పలు సూచనలు చేశారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం, విపత్తు నిర్వహణ శాఖ అలెర్ట్ మెసేజ్‌లు గమనిస్తూ తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు బయటకు రాకుండా ఉండటమే మంచిదని పేర్కొన్నారు. కొండ చరియలు విరిగిపడే, ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికార యంత్రాంగం సూచించిన సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు సహాయక చర్యలకు తమ పూర్తి సహకారం అందించాలని సూచించారు. విపత్తుల కష్ట సమయంలో తెలుగుదేశం పార్టీ ప్రజలకు అండగా ఉంటుందనే భరోసా కల్పించాలని స్పష్టం చేశారు.

# విరిగిపడిన కొండచరియలు

- విజయవాడలో రెండ్రోజులుగా వర్షాలు
- మొగల్రాజపురంలో విరిగిపడిన కొండచరియలు
- ఘటనలో నాలుగుకు పెరిగిన మృతుల సంఖ్య
- మృతుల సంఖ్య పెరగడంపై సీఎం చంద్రబాబు విచారం
- బాధితులను ఆదుకుంటాం: చంద్రబాబు
- ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం
- ఎమర్జెన్సీలో డ్రోన్లు వాడాలంటూ అధికారులకు సూచన
- ఏపీలో వర్షాలపై అధికారయంత్రాంగంతో ముఖ్యమంత్రి సమీక్ష

2లో





## మేము ఆ భూమి కొనలేదు.. ముంబయి సినీ నటి కేసులో కీలక మలుపు.!

2లో

## ఆడబిడ్డల రక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు..!

**-గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ ఘటన విచారణపై సీఎం చంద్రబాబు సమీక్ష.**

**-జిల్లా కలెక్టర్, ఎస్పీ, విచారణ అధికారులు, జెఎన్టియు విసి, సైబర్ నిపుణలతో సమీక్షించిన సిఎం.**



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 31: కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో హిడెన్ కెమేరాలు పెట్టారనే అంశంలో జరుగుతోన్న విచారణపై సంబంధిత అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఘటన వెలుగు చూసిన తరువాత ఎస్పీ, కలెక్టర్ ను నిన్న కళాశాలకు పంపిన ముఖ్యమంత్రి...అప్పటి నుంచి విచారణ వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. వందల మంది విద్యార్థినులకు సంబంధించిన అంశం కావడంతో ఘటనను సిఎం సీరియస్ గా తీసుకున్నారు. దీనిపై కేసు రిజిస్టర్ అయిన అనంతరం జరుగుతున్న విచారణపై సిఎం రివ్యూ చేశారు. ఇప్పటి వరకు విచారణలో సాధించిన పురోగతిపై అధికారులతో చర్చించారు. విద్యార్థినులు చెప్పే అంశాల ఆధారంగా లోతుగా, అన్ని కోణాల్లో విచారణ జరపాలన్నారు.

మిగతా 2లో

## జగన్ బాటలోనే చంద్రబాబు

: వైఎస్ షర్మిల విమర్శలు
వైద్య, విద్యా సంస్థలకు వైఎస్ఆర్ పేరును తొలగించడంపై షర్మిల ఫైర్
ఆనాడు మాజీ సీఎం జగన్ ఇదే పనిచేసి పెద్ద తప్పు చేశాడంటూ ట్వీట్
ఇది పక్కా ప్రతీకార చర్య అంటూ ఆగ్రహం



2లో

# సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి ఎన్ ఎం డి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 31: న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల మున్సిపాలిటీల రోడ్లు మరియు డ్రైనేజీ , తాగునీరు సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి మరియు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించి 15 వ ఫైనాన్స్ ద్వారా 7.5 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడమైనది. అందుకుగాను నంద్యాల ప్రజల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మున్సిపల్ శాఖ మంత్రివర్యులు నారాయణ కి ఎన్ఎండి ఫరూక్ ధన్యవాదాలు తెలిపారు. అలాగే రోడ్లు విస్తరణకు గాను గత ప్రభుత్వం స్థలాలు సేకరించి వారికి తగు పరిహారం చెల్లించడంలో గత రెండు సంవత్సరాలుగా జాప్యం చేస్తున్న విషయాన్ని కూడా ఇటీవల రాష్ట్ర భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఇటీవలే ప్రభుత్వం 4.5 కోట్లు విడుదల చేయడమైనది ఈ సందర్భంగా న్యాయ మరియు మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఫరూక్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ధన్యవాదములు తెలపడం జరిగింది.

# ఊపిరితిత్తుల వ్యాధితో ఎయిమ్స్‌లో చేరిన ఏచూరి



న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి ఆగస్టు 31: ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ సోకడంతో సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్నారని శనివారం పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఐసియులో చికిత్స పొందుతున్న ఏచూరి కోలుకుంటున్నారని వారు చెప్పారు. 72 ఏళ్ల సీతారాం ఏచూరి నుమోనియా తరహా ఛాతీ ఇన్ఫెక్షన్‌తో గస్టు 19న ఎయిమ్స్‌లో చేరారు. ఆయన వ్యాధి వివరాలను ఆసుపత్రి వెల్లడించలేదు. ఆయన వైద్య నిపుణుల బృందం పర్యవేక్షణలో ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌కు చికిత్స పొందుతున్నారని సిపిఎం ఒక ప్రకటనలో తెలిపింది. ఏచూరికి ఇటీవలే క్యాటరాక్ట్ ఆపరేషన్ జరిగింది.

# వరదలతో అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)



భారీ వర్షాల కారణంగా ఇప్పటి వరకు రాష్ట్రంలో 8 మంది మృతి చెందారని అధికారులు సీఎంకు వివరించారు. బాధిత కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం అందించాలని సీఎం ఆదేశించారు. ఆదివారం కూడా వర్షాలు ఉంటాయన్న సమాచారం నేపథ్యంలో ప్రతి ప్రభుత్వ విభాగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. శ్రీకాకుళం-విశాఖపట్నం మధ్య ఇవాళ రాత్రికి తుపాను తీరం దాటే అవకాశముందని అధికారులకు సీఎంకు వివరించారు. ఉత్తరాంధ్రలోని 3 జిల్లాల్లో తీరం వెంట ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం ఆదేశించారు. 3 జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తతో ఉండాలన్నారు. తుపాను తీరం దాటే సమయంలో 55 నుంచి 65 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. తీరం దాటే సమయంలో గాలుల వేగంపై స్పష్టమైన అంచనాలతో సన్నద్ధంగా ఉండాలన్నారు. ఇప్పుడు తుపాను ఎంత వేగంతో ప్రయాణిస్తుంది..ఎటువైపు వెళుతోంది అనే విషయాన్ని విశ్లేషించి అందుకు అనుగుణంగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. నష్టం జరిగిన తరువాత స్పందించడం కాదు..నష్టం తగ్గించేలా అధికారుల పనితీరు ఉండాలని స్పష్టంచేశారు. హుద్ హుద్ తుఫాను సమయంలో అనుసరించిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను నేడు పాటించాలని అధికారులకు సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో అధికారులు, ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. వర్షాలు తగ్గేవరకు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొన్ని చోట్ల 10 నుంచి 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదైందని, ఆదివారం కూడా వర్షాలు పడతాయని తెలుస్తోంది. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సీఎం ప్రజలకు సూచించారు. బుడమేరులో నీటి ఉధృతి అధికంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర, అధికారులు సీఎంకు వివరించారు. విజయవాడ నగరంలో రోడ్లపై నిలిచిన నీటిని బయటకు పంపేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులు తెలిపారు.ద

# జగన్ బాటలోనే బాబు



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 31: వైద్య, విద్యా సంస్థలకు ఎన్టీఆర్ పేరు తొలగించి మాజీ సీఎం జగన్ ఆనాడు పెద్ద తప్పు చేస్తే... ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకూడా అదే బాటలో నడుస్తున్నారు అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కూటమి ప్రభుత్వం తీరును ఆమె తప్పుబట్టారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలలకు, ఆసుపత్రులకు దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు తొలగించడాన్ని ప్రతీకార చర్యగా పేర్కొన్నారు. ఎన్టీఆర్ అయినా, వైఎస్ఆర్ అయినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడిన వాళ్లేనని, పాలనలో తమదైన ముద్ర వేశారని షర్మిల గుర్తు చేశారు. వారిని రాజకీయాలకు అతీతంగానే చూడాలి తప్పితే... నీచ రాజకీయాలు ఆపాదించడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ తీసుకువచ్చిన ఫీజు రీయింబర్స్ మెంట్, రుణమాఫీ, ఉచిత కరెంటు, పెన్షన్లు ఇలా ప్రతీ పథకం దేశానికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఆయన ఏదో ఒక్క పార్టీకి సొంతం కాదని స్పష్టం చేశారు. తెలుగు వారి గుండెల్లో వైఎస్ఆర్ స్థానం ఇప్పటికీ పదిలంగా ఉందని... వైసీపీ మీద ఉన్న కోపాన్ని ఆయన మీద రుద్దడం సరికాదని కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. వైసీపీలో వైఎస్ఆర్ లేదని, అది ఎన్నటికైనా వైవీ, సజ్జల, సాయిరెడ్డి పార్టీనే అని షర్మిల విమర్శించారు.

# వర్షాకాలంలో అంటు వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలి

## -వేంపెంట అతిసార బాధితులను పరామర్శించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.





ఆంధ్ర ప్రగతి పాములపాడు ఆగస్టు 31: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. శనివారం నంద్యాల జిల్లా పాములపాడు మండలం వేంపెంట గ్రామంలోని అతిసార బాధితులను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వేంపెంట గ్రామంలో కలుషితం నీటివల్లే అతిసారా వ్యాధి ప్రభలిందని, బోయ లక్ష్మిదేవి అతిసారా వ్యాధితో మృతి చెందడం విచారకరం అన్నారు. మరో 18 మంది వైద్యం తీసుకుంటున్నారని వారికీ వేంపెంటలోనే ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నామన్నారు. ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డు మెంబర్లు కలిసికట్టుగా గ్రామాల్లో తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్త పడాలని, మురుగునీరు నివాసాల మధ్య నిల్వ ఉండకుండా చేయాలని సూచనలు చేశారు. దోమల అవాసాలు మురుగుకుంటలు అని ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. దోమల వల్లే డేంగ్యూ, మలేరియా, విష జ్వరాలు వస్తాయని, కలుషితం తాగునీటీ వల్ల వాంతులు, విరేచనాలు కలుగుతాయని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, శుద్ధ జలాలు మాత్రమే తాగాలని ఆమె ప్రజలను కోరారు. గ్రామాల్లో సమస్య వచ్చిన వెంటనే అధికారులకు సమాచారం అందించి వాటి పరిష్కారం కోసం సహకరించగలరు కోరారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీ శబరి హెచ్చరించారు. అతిసారా వ్యాధితో మృతి చెందిన బోయ లక్ష్మిదేవి కుటుంబాన్ని ఎంపీ శబరి పరామర్శించి తన సొంత నిధులు రూ.10 వేలు అందించి, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ప్రత్యేక మెడికల్ క్యాంపును ఎంపీ శబరి సందర్శించి వైద్యులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్ డి ఓ దాసు, పాములపాడు ఎం ఆర్ ఓ సుభద్రమ్మ, ఎం పి డి ఓ గోపాలకృష్ణ, పిహెచ్ సి డాక్టర్ నాగ లక్ష్మి రెడ్డి, వేంపెంట మాజీ సర్పంచ్ గాండ్ల నాగలక్ష్మమ్మ, టీడీపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, మాజీ జడ్ పి టీ సి నాగేశ్వరావు, కట్టుబడి శ్రీనివాసులు, కురువ ఎల్లయ్య, కురువ రమేష్, పోతులపాడు శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విరిగిపడిన కొండచరియలు

విజయవాడ: ఆంధ్ర ప్రగతి ఆగస్టు 31: విజయవాడలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఓ బాలిక చనిపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఈ దుర్ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారయంత్రాంగంతో శనివారం ఉదయం సమీక్ష నిర్వహించారు. వర్షాల కారణంగా రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ జామ్ కాకుండా పరిస్థితికి అనుగుణంగా దారి మళ్లించాలని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సహాయక చర్యలకు టెక్నాలజీ వాడుకోవాలని, వాట్సాప్ గ్రూపులతో అధికారులు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో డ్రోన్లను ఉపయోగించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విజయవాడ మొగల్రాజపురం సున్నపుబట్టి సెంటర్ వద్ద ఈ ఉదయం కొండచరియలు విరిగిపడిన సంగతి తెలిసిందే. తాజాగా, ఈ ఘటనలో మృతుల సంఖ్య నాలుగుకు పెరిగింది. మృతి చెందిన వారిని మేఘన, అన్నపూర్ణ, లక్ష్మిగా గుర్తించారు. మరో వ్యక్తి పేరు తెలియరాలేదు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా, వారిని ఆసుపత్రికి తరలించారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కొండచరియలు విరిగి పడిన ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. విజయవాడలో గత రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొండచరియలు విరిగిపడగా, పలు ఇళ్లు ధ్వంసం అయ్యాయి. కాగా, ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరగడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ప్రకటించారు.

# మేము ఆ భూమి కొనలేదు..

## ముంబయి సినీ నటి కేసులో కీలక మలుపు.!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 31: ముంబయికి చెందిన సినీ నటిపై అక్రమ కేసు వ్యవహారం మరో కీలక మలుపు తిరిగింది. ఆమెపై వైఎస్సార్సీపీ నాయకుడు కుక్కల విద్యాసాగర్ చేసిన ఫిర్యాదులో కీలక సాక్షిగా పేర్కొన్న కృష్ణా జిల్లా మొవ్వ మండలం కోసూరుకు చెందిన మాజీ సర్పంచ్ నాగేశ్వరరాజు అసలు ఆ వ్యవహారంతో తనకు సంబంధమే లేదని తేల్చేశారు. తనతో పాటు, తన అల్లుడు బోరుకాటి భరత్‌కుమార్ ఆధార్ కార్డులను విద్యాసాగర్ దుర్వినియోగం చేసి, ఆ కేసులో అన్యాయంగా ఇరికించారంటూ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విజయవాడ పోలీసు కమిషనర్‌కూ లేఖ రాశారు. జగ్గయ్యపేటలో తన ఐదెకరాల భూమిని కాదంబరీ జత్వానీకి విక్రయించినట్లు ఆమె ఫోర్జరీ పత్రాలు సృష్టించారన్నది కుక్కల విద్యాసాగర్ చేసిన ప్రధాన అభియోగం. ఆ భూమిని నాగేశ్వరరాజు, ఆయన అల్లుడు భరత్‌కుమార్‌లకు ముంబయి నటి అమ్మజూపారని, వారి నుంచి అడ్వాన్సుగా 5 లక్షల రూపాయలు సైతం వసూలుచేశారని ఈ ఏడాది ఫిబ్రవరి 2న ఇబ్రహీంపట్నం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో విద్యాసాగర్ పేర్కొన్నారు. వారిద్దరినీ సాక్షులుగా చేర్చారు. అప్పట్లో ఈ కేసులో నాగేశ్వరరాజు, భరత్‌కుమార్‌ల వాంగ్మూలాలను ఇబ్రహీంపట్నం పోలీసులు రికార్డు చేశారు. అయితే తమకు ఎవరూ ఆ భూమిని అమ్మజూపలేదని, తామెవరికీ అడ్వాన్స్ కూడా ఇవ్వలేదని తాజాగా చేసిన ఫిర్యాదులో స్పష్టంచేశారు. ఇందంతా చూస్తుంటే ముంబయి నటిపై పోలీసులు ఎంత అన్యాయంగా కేసు పెట్టారో అర్థమవుతోంది. కృష్ణా జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్, విద్యాసాగర్ తండ్రి కుక్కల నాగేశ్వరరావు తమకు సన్నిహితులని, ఆయనపై తమకెంతో గౌరవముందని, కానీ ఆయన కుమారుడు విద్యాసాగర్‌తో తమకెలాంటి సంబంధాలు లేవని నాగేశ్వరరాజు కూచిపూడి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో స్పష్టంచేశారు. తిరుమల శ్రీవారి దర్శనానికి సిఫారసు లేఖల కోసం తమ ఆధార్ కార్డుల నకళ్లను కుక్కల నాగేశ్వరరావు దగ్గర వ్యక్తిగత సహాయకుడిగా పనిచేసిన గౌరిపర్తి శ్రీనివాసరావుకు అందజేశామని, వాటిని దుర్వినియోగం చేసి ఆ కేసులో తమను ఇరికించారని నాగేశ్వరరాజు పేర్కొన్నారు. "నేను, నా అల్లుడు భరత్‌కుమార్ ముంబయి నటి నుంచి ఐదు ఎకరాలు కొన్నట్టు, 5 లక్షల రూపాయలు అడ్వాన్స్‌గా చెల్లించినట్టు మా ఆధార్‌కార్డులను ఉపయోగించి నకిలీ పత్రాలు సృష్టించారు. ఆ విషయం మాకు పోలీసులు, మీడియా ద్వారా తెలిసింది. మేం ఆ భూమిని కొనలేదు. అడ్వాన్స్ కూడా ఏమీ ఇవ్వలేదు. విద్యాసాగర్, శ్రీనివాసరావు కలసి మమ్మల్ని ఆ కేసులో ఇరికించారు. వారు చేసిన పనికి మా పరువు ప్రతిష్ఠలకు భంగం వాటిల్లింది. వారిద్దరిపైన చర్యలు తీసుకోండి. ఈ కేసుతో మాకు సంబంధం లేదు. మాకు న్యాయం చేయండి" అని నాగేశ్వరరాజు ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయవాడ సీపీకి చేసిన ఫిర్యాదులోనూ ఈ విషయాలను ప్రస్తావించారు. చిందా నాగేశ్వరరాజు ఫిర్యాదుచేశారని, కానీ అది కూచిపూడి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన వ్యవహారం కాకపోవడంతో కేసు నమోదుచేయలేదని కూచిపూడి ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. నాగేశ్వరరాజు కంప్లైంట్?పై విజయవాడ పోలీసుల్ని, న్యాయనిపుణుల్ని సంప్రదించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్టు కృష్ణా జిల్లా పోలీసులు తెలిపారు.

# ఆడబిడ్డల రక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు..!

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటి వరకు జరిపిన పరిశీలనలో హిడెన్ కెమేరాలు ఏవీ దొరకలేదని అధికారులు చెప్పగా...మరింత లోతుగా విచారణ జరపాలన్నారు. అనుమానితుల ఫోన్లు, ల్యాప్ ట్యాప్ లను సైబర్ నిపుణుల ద్వారా పరిశీలించాలన్నారు. డాటా తొలగించే అవకాశాన్ని కూడా పరిగణలోకి తీసుకుని టెక్నికల్ గా ఉన్న అన్ని వనరులను ఉపయోగించుకోవాలన్నారు. ఆడబిడ్డల భద్రత, మహిళల వ్యక్తిగత గోప్యత విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఇటువంటి ఘటనలు జరగకుండా సైబర్ సెక్యూరిటీ నిపుణుల ఆధ్వర్యంలో డీ బగ్గింగ్ డివైసెస్ తో అన్ని చోట్లా తనిఖీలు చేపట్టే విషయాన్ని పరిశీలించాలని ఆదేశించారు. నేరం జరిగిందా లేదా అనేది పూర్తి విచారణ తరువాతనే తేలుతుందని....తప్పు జరిగిందని తేలితే మాత్రం నిందితులను వదలేది లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో విద్యార్థినుల మనోభావాలను గౌరవించాలని సిఎం సూచించారు. వారి ఆవేదన అర్థం చేసుకుని విచారణ చేయాలని సూచించారు. చదువుకునే ఆడబిడ్డలకు ఇలాంటి వివాదం తలెత్తితే మానసికంగా తీవ్ర ఆందోళన చెందుతారని...వారికి, వారి తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఎవరి దగ్గరైనా ఘటనకు సంబంధించి అదనపు సమాచారం, ఆధారాలు ఉంటే నేరుగా తనకే పంపాలని సిఎం కోరారు. ఇదే సమయంలో కొందరు ఈ ఘటనను ఆధారంగా చేసుకుని విద్యార్థులను మరింత భయపెట్టేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని....అలాంటి వారి చర్యలను అడ్డుకోవాలని సిఎం అధికారులకు సూచించారు. సున్నితమైన అంశాల విషయంలో తప్పుడు ప్రచారం మరింత నష్టం చేస్తుందని సిఎం అన్నారు. ఎప్పటికప్పుడు విచారణ వివరాలు తనుకు చెప్పాలని....ఘటనలో తప్పు ఉందని తేలితే మాత్రం ఎవరినీ ఉపేక్షించేది ఉండదని సిఎం స్పష్టం చేశారు. తిరిగి విద్యార్థినులు ప్రశాంతంగా చదువు కొనసాగించే పరిస్థితి కల్పించాలని సిఎం అధికారులను ఆదేశించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 01 సెప్టెంబర్ 2024

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి.

**-క్షేత్రస్థాయి అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలి.**

**-కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08514-293903 ను సంప్రదించండి.**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 31: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా మరో మూడు రోజులపాటు వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలందరూ అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నందున అత్యవసరమైతే తప్ప ప్రజలెవరూ బయటకు రావద్దన్నారు. శిథిలావస్థలో ఉన్న సంక్షేమ హాస్టళ్ళు, పాఠశాల భవనాల కింద విద్యార్థులు ఎవరు నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కూలిపోయే మట్టి మిద్దెల కింద ప్రజలు ఎవ్వరు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తడిసిన కరెంటు స్తంభాలను కూడా ఎవరూ ముట్టుకోరాదన్నారు. కరెంటు తీగలు తెగిపడే ప్రమాదాలు జరగకుండా చూడాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను అధికారులను ఆదేశించారు. వర్షపు నీటితో మ్యాన్ హెూల్స్ బ్లాక్ కాకుండా చూసుకోవ్వాలన్నారు. నదీ పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో కాలువలు, అవుట్ లెట్ లలో చెత్తాచెదారం చేరకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా తాగునీరు ఆహారం కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు అధికారులందరూ స్థానికంగా అందుబాటులో ఉండి చర్యలు చేపట్టాలన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు వాగులు, వంకలలో ప్రజలెవరు దాటకుండా అప్రమత్తం చేయాలన్నారు. పశు సంపద కూడా దాటించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధుల ప్రబలకుండా వైద్య



సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులందరూ ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎప్పటికప్పుడు తగు సూచనలు, సలహాలు ఇవ్వడంతోపాటు అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు వస్తే కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08514-293903 కు తెలియజేయాలని ఆమె పేర్కొన్నారు.

# నంద్యాల ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటాం

**-శిల్ప మహిళా సహకార చైర్పర్సన్ నాగిని రవి సింగారెడ్డి.**



ఆంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు 31: పేదింటి మహిళల ఆర్థిక బలోపతానికి శిల్పా మహిళా సహకర్ బ్యాంక్ కృషి చేస్తుందని అన్నారు శిల్పా సహకార సంఘం ద్వారా 131 మంది మహిళలకు దాదాపుగా 20 లక్షల రూపాయల చెక్ లను స్థానిక శిల్పా సేవాసమితి కార్యాలయంలో శిల్ప సహకార సంఘం చైర్ పర్సన్ నాగిని రవి సింగారెడ్డి అందజేశారు మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా శిల్పా మహిళా సాగర్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా నంద్యాల లో పేద మహిళలకు ఆర్థిక చేయూత అందజేస్తూ తక్కువ వడ్డీతో రుణాలను అందజేస్తున్నామని తెలిపారు ఇందులో భాగంగా నేడు 130 మంది మహిళలకు 20 లక్షల రూపాయల రుణాలను అందజేయడం జరిగిందన్నారు రుణాలను సకాలంలో చెల్లించి మరి కొంతమంది మహిళలకు సహకారం అందించాలని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. నంద్యాల ప్రజలందరికీ శిల్ప కుటుంబం ఎప్పుడూ తోడుగా ఉంటుందని ఎవరు అధైర్య పడవద్దని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ మహిళా బ్యాంక్ మేనేజర్ హరి లీల సేవా సమితి సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# ఇ - పంట నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయండి.

**-వ్యవసాయ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 31: ఖరీఫ్ సీజన్ 2024 కు సంబంధించి ఈ-పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజుకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు శనివారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో ఇ - పంట నమోదుపై జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తో కలిసి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 2024 ఖరీఫ్ సీజన్ లో సాగైన పంట వివరాలను ఇ - పంట నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేసి ఈ నెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాష్ట్రస్థాయిలో నంద్యాల జిల్లా 20 వ స్థానంలో ఉందని నిర్ణీత కాల వ్యవధి కంటే ముందుగానే పూర్తిచేసి ఎగువ స్థానంలో ఉంచేందుకు కృషి చేయాలన్నారు. అలాగే విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విఆర్ఓ అధికార ధ్రువీకరణ, రైతు ఈ కేవైసీ ఏకకాలంలో పూర్తి చేస్తూ ఇ-పంట నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేసి జిల్లాను టాప్ 5 లో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అతి తక్కువ ప్రగతి చూపిన మండల వ్యవసాయ అధికారులను మందలిస్తూ పనితీరు మెరుగుపరచుకొని రాష్ట్రంలో జిల్లాను ఎగువ స్థానంలో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళి కృష్ణ, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 94.5 శాతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పూర్తి.

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్ట్ 31: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని సాయంత్రం 6 గంటల సమయానికి 94.5 శాతం పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నంద్యాల పట్టణంలోని 26, 27 వార్డులలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. నంద్యాల, బండి ఆత్మకూరు మండలాల్లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వృద్ధ మహిళలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే అన్ని మండలాలలో వర్షాలు కురుస్తున్నప్పటికీ లెక్కచేయకుండా సాయంత్రం 6 గంటల సమయానికి 2,07,003 మందికి పెన్షన్లను పంపిణీ చేసి 94.5 శాతం పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# రుద్ర గణేష్ మండపంను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆవేశం 31: నంద్యాల స్థానిక 19 వ వార్డు పోన్నాపురం గ్రామం నందు 19వ వార్డు ఇంచార్జ్ షేక్ మున్నా తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన రుద్ర గణేష్ మండపంను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడతా పోన్నాపురం గ్రామంలో గణేష్ మండపాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని గ్రామంలో కలిసికట్టుగా పనిచేసి పార్టీకి మంచి పేరు తీసుకొని రావాలని పోన్నాపురం , పొన్నాపురం కాలనీ కి ఏ అవసరం వచ్చినా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నేను (ఎన్ఎండి ఫిరోజ్) కచ్చితంగా సహకరిస్తామన్నారు. అలాగే భవిష్యత్తులో 19వ వార్డు ఇంచార్జ షేక్ మున్నా మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్టు అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 19 వార్డు నాయకులు కెసిపి పుల్లయ్య, విశ్వనాథ్ గౌడ్, నాగ మద్దిలేటి ,లాయర్ హరి నాగిశెట్టి, వడ్డే జనార్ధన్, ఈడిగా జనార్దన్ గౌడ్ ,సుబ్బు ,కాజాశంకర్ సురేష్ చౌదరి జగదీష్ ప్రసాద్ గౌడ్ బండల ఉసేని, షేక్ ముర్తుజా అబ్దుల్లా ,నాగేశం మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న ఉసేని కేవిల్ దీపక్ రెడ్డి ఇసుక చాంద్ గుల్లి , గఫార్ బుగ్గ రాముడు విగ్నేష్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం

**సుదీర్ఘకాలం పోలీస్ డిపార్ట్మెంట్ లో సేవలందించడం అభినందనీయం**

**శేషజీవితం మీ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్ష**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 31: నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం లో జరిగిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నేడు పదవీ విరమణ పొందిన పీఎస్ రామాంజనేయులు , అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఫ్యాక్షన్ జోన్.ని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో అంకితభావంతో మంచి సేవలు అందించారని, విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఎక్కడ రాజీ పడకుండా ఉద్యోగ బాధ్యతలు చక్కగా నిర్వర్తించారని ,సుదీర్ఘకాలం అనగా 30 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వరకు పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేయడం అనేది చాలా గొప్ప విషయం అని ఈ ప్రయాణంలో ఎన్నో ఉడుదుడుకులు కష్టసుఖాలు ఇబ్బందులను ఎదుర్కొని ఉంటారని వారి వద్ద నుండి కొత్తగా పోలీస్ డిపార్ట్మెంట్ లో చేరిన వారు ఎన్నో పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, పోలీస్ డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్ గా ఎంపికకాబడి ఏఎస్ఐ స్థాయి వరకు చేరుకోవడంలో మీ కష్టంతో పాటు మీ యొక్క జీవిత భాగస్వామి యొక్క సహకారం ఎంతో గొప్పదని అభినందించారు.

అంతేకాక ప్రస్తుతం రిటైర్ అవుతున్న వారి యొక్క పిల్లలు మంచి స్థాయిలో ఉండడం అనేది సంతోషించదగ్గ విషయమని అంతేకాక మిగిలిన జీవితాంత మీ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆ దేవుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, మీకు ఏదైనా అవసరం అయినప్పుడు తప్పనిసరిగా నన్ను కానీ ఇతర అధికారులను కానీ నేరుగా సంప్రదించవచ్చునని పోలీస్ డిపార్ట్మెంట్ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సంతోష్ ,సబ్ సీఐ ఏరిష వాలి , డీసీర్బ్ సీఐ జయరాములు , సైబర్ సెల్ , సీఐ ప్రియతమ్ రెడ్డి , రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్, శ్రీనివాసులు మరియు సబ్ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెలాసిటీ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే కార్యక్రమం

**. -ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాల్గొన్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**








ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 31: నంద్యాల నంద్యాల పట్టణ శివారులోని రైతు నగరంలో ఉన్న యాతం జయచంద్ర రెడ్డి ఫంక్షన్ హాల్ లో వెలాసిటీ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కే.శ్రీనివాస్ రావు , మాధవిలత ఆధ్వర్యంలో జరిగిన వెలాసిటీ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డేలో ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, రామకృష్ణ విద్య సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి, డిఐఈఓ సునీత పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. ఫ్రెషర్స్ డే లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థినీ విద్యార్థుల ఉత్సాహం చూస్తుంటే చదువుతున్న వెలాసిటీ జూనియర్ కాలేజీకి నంద్యాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా ఉన్నారన్నారు . చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అదేవిధంగా పట్టుదలతో విజయాలను సాధించాలన్నారు . మీకు ఏ అవసరం వచ్చినా నేనున్నానని మర్చిపోవద్దని హామీ ఇచ్చారు . అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానాలు చేశారు. అలాగే కాలేజీ యాజమాన్యం ఎన్ఎండీ ఫిరోజ్ కి మెమోంటో తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మిద్దె చిన్న ఉసేని దీపక్ రెడ్డి ఇసుక చాంద్ కామిని మల్లికార్జున గాలి చంద్రశేఖర్ గుల్లి ఫరూక్ మరియు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

**-ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి.**

**-మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 31: ఏపీలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో ఆంధ్రప్రదేశ్లో నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్ష సూచనలు ఉన్న తరుణంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సూచనలు చేయాలన్నారు. అవసరమైన సహాయక చర్యలకు ప్రభుత్వ సిబ్బంది సిద్ధంగా ఉండాలని చెప్పారు. మ్యాన్ హెూల్, కరెంట్ తీగలు తెగిపడే ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. వాగులు, వంకల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు.

# జోరు వాన లో సైతం

## లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



-కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడోసారి పెన్షన్ల పంపిణీ.
-ఒకటో తారీకు అధికారులకు సెలవు కావడంతో ముందురోజే పెన్షన్ల అందజేత.
-సంవత్సరానికి 36 వేల కోట్ల రూపాయలు పెన్షన్ల పంపిణీ.
-రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ఇచ్చిన మాటకి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం.
-గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్
-గత ముఖ్యమంత్రి ప్రజల్లోకి వస్తే కద సమస్యలు తెలిసేది అంటూ చురకలు.
-ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు వ్యూహాత్మకంగా రాష్ట్ర అభివృద్ధి దిశగా అడుగులు



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 31: ఇచ్చిన మాటకు కట్టుబడి... రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకెళ్తుందని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు. నంద్యాల టౌన్ 26 ,27 వార్డులలో రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఉదయమే లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి మంత్రి పెన్షన్ పంపిణీ చేస్తుండడంతో అటు పెన్షన్ దారులు ఆనందం వ్యక్తం చేయగా, ఇటు అధికారులు, ప్రజాప్రతినిధులు... మంత్రి ఫరూక్ పనితీరును మెచ్చుకున్నారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా ఇంటి వద్దకు వచ్చిన మంత్రిని లబ్ధిదారులు ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ పెన్షన్ నగదు అందుకుని, అభినందనలు తెలియజేశారు. పలువురు వారి సమస్యలను మంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ రోజు తెల్లవారుజాము 6 గంటల నుంచే అధికారులు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులైన వారందరికి పెన్షన్ నగదును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ విధంగా చెప్పిన సమయానికి పెన్షన్ పంపిణీ చేయడం మూడో నెల అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతినెల ఒకటో తేదీ పెన్షన్ పంపిణీ చేయాలని ఉన్నప్పటికీ... ఈ నెలలో మాత్రం ఒకటో తేదీ ఆదివారం రావడంతో అధికారులను ఇబ్బంది పెట్టకూడదని ఉద్దేశంతోనే ఒకరోజు ముందుగానే పింఛన్ పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అయితే ఈ క్రమంలో రెండవ తేదీ పెన్షన్ ఇవ్వాలని సూచించిన... ఇచ్చిన మాట ప్రకారం ఒకటే తేది పింఛన్ పంపిణీ చేయాలని, ఒకటో తేదీ ఆదివారం వచ్చిన నేపథ్యంలో సీఎం నిర్ణయంతో ఓ రోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్ నగదును ఇంటింటి కెళ్ళి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఒకవైపు వర్షం పడుతున్నప్పటికీ ఇంటింటికి వెళ్లి పెన్షన్ నగదును అందజేస్తుండడంతో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం పెన్షన్ నగదు కోసం కూటమి ప్రభుత్వం సంవత్సరానికి 36 వేల కోట్ల రూపాయల నగదును వెచ్చిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ అవగాహన పాలన రాహిత్యంతో ఖజానా ఖాళీ అయిందని మండిపడ్డారు. అయినప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు నాయుడు సమయానికే పెన్షన్ నగదు ఇంటింటికి తీసుకెళ్లి ఇచ్చేలా ఆదేశించడం కూటమి ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్ అని తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి పెన్షన్ పంపిణీ మొదలుపెట్టిన అధికారుల అందరికీ తాను అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సైతం గత ప్రభుత్వం రకరకాలుగా డైవర్ట్ చేసిందని మండిపడ్డారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారులు వచ్చాక ముందుగా లోకల్ బాడీస్ బలోపేతం కావాలనే ఉద్దేశంతో ఓ ప్రణాళికబద్ధంగా పరిపాలన విధానాన్ని ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 27 వార్డు కౌన్సిలర్ జైనాబి , కౌన్సిలర్ శ్రీదేవి మాజీ కౌన్సిలర్లు దస్తగిరి , పల్లె సుబ్బయ్య కొండారెడ్డి వెంకటేశ్వర్లు శంషీర్ కులాయి భాష బాబు సాయిరాం , బాలు మరియు మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# అమరావతి, పోలవరంలకు కేంద్రం నుండి నిధుల కేటాయింపులు సాధించడంపై హర్షం

-అదేవిధంగా వెనుకబడిన జిల్లాలకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక నిధులను రాబట్టాలి.
-శిథిలావస్థలో ఉన్న రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి.
- ముఖ్యమంత్రి కి లేఖ వ్రాసిన బొజ్జా దశరథరామిరెడ్డి.



ఆంధ్రప్రగతి నంద్యాల ఆగస్ట్ 31: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానాపై ఆర్థిక భారం పడకుండా అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నుండి నిధుల కేటాయింపులు సాధించడంపై క్రియాశీలకంగా వ్యవహరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి అభినందనలు తెలిపారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధుల కేటాయింపులు సాధించిన సందర్భంగా రాష్ట్ర సమగ్రాభివృద్ధి, రాయలసీమ సాగునీటిరంగ అభివృద్ధికి కార్యాచరణ చేపట్టాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు దశరథరామిరెడ్డి లేఖ వ్రాసారు. ఈ సందర్భంగా శనివారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ..

రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై మీ క్రియాశీల కార్యాచరణ వలననే కేంద్రం నుంచి నిధుల సమీకరణలో విజయం సాధించారు. అదే స్ఫూర్తితో శిథిలావస్థకు చేరిన రాయలసీమ సాగునీటి రంగాన్ని ముఖ్యమంత్రి గాడిన పెడతారన్న ఆశాభావాన్ని రాయలసీమ సమాజం ఆశిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ యోగ్యమైన భూమిలో 42 శాతం రాయలసీమ ప్రాంతంలో ఉన్నప్పటికీ, రాష్ట్ర సాగునీటి బడ్జెట్ లో కేవలం 15 శాతం నిధులే గత 10 సంవత్సరాలుగా ఖర్చు చేయడంతో నాలుగు దశాబ్దాలుగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులలో ఏమాత్రం పురోగతి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మించిన ప్రాజెక్టుల నిర్వహణకు కూడా నోచుకోకపోవడంతో సాగునీటి ప్రాజెక్టుల ఆధారంగా రాయలసీమలో పంటల సాగు "దినదిన గండం నూరేళ్ళ ఆయస్సు" లాగా కొనసాగుతున్నదనీ, దీనివలన రాయలసీమ సమాజం ఆర్థికంగా, సామాజికంగా తీవ్రంగా నష్టపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి బడ్జెట్ లో 42 శాతం నిధులు రాయలసీమకు కేటాయించడం.
2. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరచిన వెనుకబడిన జిల్లాల బుందేల్ కండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ నిధులను కేంద్ర ప్రభుత్వం నుండి తక్షణమే సాధించడం.
3. అభివృద్ధి చెందిన ప్రాంతాలతో పాటుగా రాయలసీమ సమానాభివృద్ధి సాధించడానికి, కేంద్ర ప్రభుత్వం అమలు పరిచే ప్రధాన మంత్రి క్రిషి సించాయ్ యోజన నిధులను, రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ పర్పస్ వెహికల్ ద్వారా నిధులను, గ్రాంట్ లను సాధించడం.
4. రాయలసీమ సాంప్రదాయ వనరులైన చెరువుల పరిరక్షణ, నిర్మాణం, వాటిని వాగులు, వంకలు, నదులు, కాలువలతో అనుసంధానం చేపట్టడం. దీనితో పాటు పెన్నా నది పునరుజ్జీవనం, సామాజిక అటవీ అభివృద్ధి, పర్యవరణ పరిరక్షణను చేపట్టడం.

ఒక నిర్ధిష్టమైన ప్రణాళికతో చేపట్టాల్సిన ఈ కార్యక్రమాలకు ప్రత్యేక సాంప్రదాయ వనరుల, పర్యావరణ పరిరక్షణ మిషన్ ను ఏర్పాటు చెయ్యడం లాంటి అంశాలపై క్రియాశీలకంగా నిర్ణయాలు తీసుకుని, తద్వారా రాయలసీమకు ముఖ్యమంత్రి అండగా వుండాలని రాయలసీమ సమాజం ఆశిస్తున్నదని తెలిపారు. అన్ని రకాల వాణిజ్య, ఉద్యానవన పంటలు పండించే, విత్తనోత్పత్తి చేయగలిగే అన్ని వనురులు కలిగి, రాష్ట్రంలో 42 శాతం వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్న రాయలసీమలో సంపద సృష్టికి దోహదపడే పై కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని లేఖలో ముఖ్యమంత్రికి బొజ్జా విజ్ఞప్తి చేసారు.

# భయం గుప్పెట్లో... వేంపెంట అడవి బిడ్డలు.!

-జోరుగా కురుస్తున్న వర్షాలతో చెంచుల జీవనం అస్తవ్యస్తం.
-గుడారంలోకి వర్షపు నీరు చేరడంతో నిద్రించడానికి లేక చిన్నపిల్లలతో అవస్థలు.
-పట్టించుకునే అధికారులే లేకపోవడం సిగ్గుచేటు.



ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు ఆగస్టు 31: నంద్యాల జిల్లా పాములపాడు మండలం వేంపెంట గ్రామంలోని చెంచు కాలనీలో జోరుగా కురుస్తున్న వర్షాలతో భయం గుప్పెట్లో అడవి బిడ్డలు అష్ట కష్టాలు పడుతున్నారు. ఈ కాలనీలో దాదాపు 30 కుటుంబాలు చెంచులు ఇల్లు కట్టుకోవడానికి స్తోమత లేక ప్రభుత్వం ఇచ్చిన స్థలాలలో తారు పట్టాలతో గుడారాలు వేసుకుని జీవనం చేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న జోరు వర్షాలతో బట్టలన్నీ కారుతూ కాలనీ మొత్తం వర్షపు నీరు చేరింది. దీంతో రాత్రి వేళల్లో పడుకోవడానికి కూడా వీలు లేక చంటి పిల్లలతో నానా అవస్థలు పడుతున్నారు. ఒకవైపు దోమలు, మరొకవైపు గుడారాల్లో చేరిన వర్షపు నీరు చెంచులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఎప్పుడైనా వరుసగా జోరు వానలు పడితే ప్రభుత్వ అధికారులు అప్రమత్తంగా ఉంటూ సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. కానీ వేంపెంట గ్రామంలోని చెంచు కాలనీవాసుల కష్టాలను పట్టించుకునే అధికారులే లేకపోవడం సిగ్గుచేటు. అడవి బిడ్డలు అంటే మనుషులు కాదా వారి బాధలను పట్టించుకోవాల్సిన బాధ్యత ఎవరిది, వారి కష్టాలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక భయం గుప్పెట్లో జీవనం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికే గ్రామంలో డయేరియా ప్రబలడంతో ఒకరు మృత్యువాత పడ్డారు. దీంతో చెంచు కాలనీవాసులు కూడా భయాందోళన చెందుతున్నారు. కనీసం వారు వంట చేసుకోవడానికి కూడా వీలు లేక పిల్లలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి ఆహార పదార్థాలు అందజేయాలని నివాసులు కోరుతున్నారు.

# విద్యుత్ వినియోగంపై అప్రమత్తంగా ఉండండి.

-మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి.




ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 31: అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహానంది మండలంలో అల్పపీడనం ప్రభావంతో, ఏడతెరిపిలేని వర్షాలు కురుస్తాయని, ఆ వర్షాలు కురిసినప్పుడు మీ దగ్గరలో కాని,మీ ఇంటిలో కాని ఎలాంటి విద్యుత్ పరికరాలను ఆరుబయట కరెంటు స్తంభాలను,తడి చేతితో తాకవద్దని తెలిపారు. ఈ వర్షాల దాటికి విద్యుత్ స్తంభాలు విరిగిపడే అవకాశం ఉందని,రైతులు వర్షాల వల్ల పంటపొలాల్లో విద్యుత్ మోటార్లు నీటిలో మునిగి ఉంటాయని, స్టార్టర్ బాక్సులు తడిసి ఉంటాయని,రైతు సోదరులు వాటిని ముట్టుకునే ప్రయత్నం చేయరాదన్నారు. పశువులను మేపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని,విద్యుత్ స్తంభాలకు కట్టరాదని, ఇంట్లో బట్టలను అరేసుకోవడానికి విద్యుత్తు తీగలను వాడరాదని అని తెలిపారు. ఉరుములు, పిడుగులు సంభవించినప్పుడు విద్యుత్ లైన్స్ క్రింద ఉండరాదని,మీ కనుచూపు మేర ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడిన వెంటనే మీ ఏరియా కరెంటు ఆఫీసుకి కాని,1912 నెంబర్ కు గానీ,మీ యొక్క లైన్ మెన్ కు సమాచారం అందించి, ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని తెలిపారు. అప్రమత్తంగా లేకపోతే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని, విద్యుత్తు సమస్యలుంటే వెంటనే సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.


# పెన్షన్ పెంచి పేదల జీవితాల్లో వెలుగునింపిన సీఎం చంద్రబాబు.

-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 31:** రాష్ట్రంలో పెన్షన్ అంటే గుర్తుకు వచ్చేది ఎన్టీఆర్ అని, పేదలను ఆదుకునేందుకు, వారికీ మనోధైర్యం కల్పించేందుకు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మొట్ట మొదటి సారి రాష్ట్రంలో పెన్షన్ స్కీమ్ ప్రవేశపెటారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గుర్తు చేసుకున్నారు. శనివారం నంద్యాల జిల్లా పాములపాడు, ఎర్రగూడూరు గ్రామాల్లో ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్లను ఎంపీ బైరెడ్డి శబరి అర్హులైనవారికీ పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్ట మొదటి సారి వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, తదితర అర్హులైన వారిని గుర్తించి నెలకు ప్రభుత్వం రూ.50 లు అందించిన భరోసా కల్పించిన మహానేత, దివంగత ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని ఎంపీ శబరి అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన వారి పెన్షన్ గతం కంటే రెట్టింపు పెంచి ప్రతి నెల 1 వ తేదిన వారి ఇంటి వద్దకే వచ్చి అందించడం అభినందనీయం అన్నారు. ఈ నెల 1 వ తేది ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్ అందించిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. పేదరిక నిర్మూలనకు ఈ పెన్షన్ పెంపు ధోహదం చేస్తుందని, ఎక్కడా అలసత్వం, నిర్లక్ష్యం లేకుండా లబ్ధిదారులు ఇంటికి వెళ్లి ప్రభుత్వ ఉద్యోగులు వృద్ధులు, దివ్యాంగులు, వితంతు, వంటరి మహిళా, డప్పు, గీత కార్మికులకు, హిజ్రాలకు, ధీర్ఘకాలిక వ్యాధితో బాధపడేవారికి పెన్షన్ అందించడం గొప్ప యజ్ఞం లాంటిదని, ఈ ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని ఎంపీ శబరి అన్నారు. ఈ పెన్షన్ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డా . కాకరవాడ చిన్న వెంకటస్వామి, నాగేశ్వరావు, శ్రీనివాసులు, కురువ ఎల్లయ్య, కురువ రమేష్, శివానందరెడ్డి ఆయా గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 01 సెప్టెంబర్ 2024



# నటసింహం

## 50 సంవత్సరాల సినీ ప్రయాణం

1974 సంవత్సరం ఆగష్టు 30న మొదల్కైన నందమూరి బాలకృష్ణ నట ప్రయాణం 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో సెప్టెంబర్ 1న వేడుక

**1974 సంవత్సరం ఆగష్టు 30న మొదల్కైన నందమూరి బాలకృష్ణ నట ప్రయాణం 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో సెప్టెంబర్ 1న వేడుక నిర్వహించనున్న విషయం తెలిసిందే. నటనలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నటులు చాలామంది ఉండి ఉంటారు. కానీ ఇప్పటికీ కథానాయకుడిగా కొనసాగుతూ ఉండడం బాలకృష్ణ ప్రత్యేకతగా నిర్వాహకులు భావించి ఉంటారు. ఇక్కడ నా వ్యాస ఉద్దేశ్యం ఆయన ఈ 50 ఏళ్లలో నటించిన సినిమాల ప్రత్యేకత గురించి కాదు, ఆయన "రెండోవైపే".**

### ట్రోలింగ్ బారినపడినా..

సోషల్ మీడియాలో ల్కెకుల కోసం విన్యాసాలు చేస్తూ ప్రాణాలు పోగొట్టుకుంటున్న వారు, కామెంట్లు రావడం లేదని కుమిలిపోయేవారు, నెగిటివ్ కామెంట్స్ వస్తున్నాయనో, ట్రోలింగ్ చేస్తున్నారనో మనోవ్యథకు గురై మంచం పట్టేవారి గురించి ఎక్కడో వెతకాల్సిన అవసరం లేదు. ఇలాంటి వారందరూ తెలుసుకోవాల్సింది, చూడాల్సింది బాలకృష్ణ రెండోవైపే. ఎందుకంటే ఇప్పుడు సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న అబద్దాలు, అర్థ సత్యాలకు అమరుల్కైన దేశనాయకుల నుంచి నటులు, ప్రముఖుల అందరికంటే ముందే వీటి బారినపడి బాలకృష్ణ వ్యక్తిత్వ హననానికి గురయ్యారు. సెల్‌ఫోన్లలో ఎస్‌ఎంఎస్‌లు మొదల్కైనప్పుడే దారుణంగా ట్రోలింగ్‌కు గురైన ఏకైక వ్యక్తి బాలకృష్ణ. కేవలం అతడి వ్యక్తిత్వాన్ని కించపరచడానికి, ప్రతిష్టను దెబ్బతీయడానికి, కనీస జ్ఞానం, అవగాహన లేని వ్యక్తిగా ప్రజలముందు నిలపెట్టడానికి, అతని అభిమానులు అని చెప్పుకోవడానికే సమాజంలో సంకోచించే పరిస్థితి కల్పించడానికి కొందరు వ్యక్తులు ఈ దుష్ప్రచారం పనికట్టుకొని చేశారు. ఓ సమయంలో అభిమానులు కూడా అవి ఎంతోకొంత నిజమేనేమో అని భావించే పరిస్థితి కొచ్చారు. అయితే, తనమీద దారుణమైన కథనాలు పుట్టిస్తున్నా, ట్రోలింగ్‌లు జరుగుతూ ఉన్నా బాలకృష్ణ కుంగిపోవడం, బాధపడటం కాదు కదా కనీసం స్పందించలేదు.


### ఎదిగిన కొద్దీ ఒదగమని...

తన సహనటులు చార్టర్డ్ ఫ్లయిట్స్‌లో విహారాలు చేస్తున్నా, నిన్న మొన్నటి కుర్రహీరోలు బిజినెస్ క్లాస్‌లో ప్రయాణించడం తమ హక్కుగా భావిస్తున్నా, నేటికీ సినిమా షూటింగ్‌లకి ఎకానమీ క్లాస్‌లో విమాన ప్రయాణం చేస్తున్న నటుడు బాలకృష్ణ. టి.వి. సీరియల్ నటులు కూడా కారవాన్ వాహనంలో సేదదీరటానికి తహతహలాడుతుంటే ఇప్పటికీ టేబుల్ ఫ్యాన్ పెట్టుకొని చేతిలో పుస్తకంతో కుర్చీలో సేదతీరే బాలకృష్ణ నుంచి నేర్చుకోవాల్సింది... ఎదిగిన కొద్దీ ఒదగడం అనేది మాటల్లో కాదు ఆచరణలో ఉండాలనే. ఇచ్చిన దానం గురించి, చేసిన సాయం గురించి తనకు తానుగా ఏనాడూ చెప్పుకోకపోవడం బాలకృష్ణ లక్షణం. కేవలం సినిమా నటుడిగానే కాదు... దశాబ్దాల పాటు అధికారం తమ కుటుంబంతో కొనసాగుతున్నప్పటికీ అవినీతి, అధికార దర్పం కాదు కదా కనీసం ఆ ఆలోచనలు కూడా దరిచేరనివ్వలేదు. పెద్ద పేరున్న సినిమా నటుల నుండి గల్లీ లీడర్ల వరకు ప్రైవేటు సైన్యంలా బౌన్సర్లను రక్షణ పేరిట వెంటేసుకుని తిరగడం స్టేటస్ సింబల్‌గా భావిస్తున్న ప్రస్తుత సమయంలో ఏకకాలంలో ఎన్నో పాత్రలు, మరెన్నో కార్యక్రమాలు నిజ జీవితంలో పోషిస్తున్న బాలకృష్ణ తనకు తానే రక్షకుడు.

### చిన్నపిల్లల మనస్తత్వానికి ప్రతిరూపం

ఎవరూ జీవితంలో పరిపూర్ణులు కారు. ఏ ఒక్కరూ విమర్శలకు అతీతులు కాలేరు. ఆ రెంటి మధ్య ఉన్న జీవన గమనం ఎలా ఉన్నది, దాని నుంచి మనమేం నేర్చుకోగలం అన్నదే ముఖ్యం. తన సహనటుడు మెగాస్టార్‌గా ప్రశంసలందుకుంటున్న చిరంజీవి నుంచి తన ప్రస్తుత చిత్రంలో నటిస్తున్న బాలీవుడ్ నటుడు బాబీడియోల్ వరకు ఆయన్ని దగ్గర నుంచి పరిశీలించిన అనేకమంది చెప్పేది... బాలకృష్ణ చిన్న పిల్లల మనస్తత్వం కలవాడని.. అది నూరుపాళ్ల నిజం. 'ఏ ఈర్ష్య, ద్వేషం, అసంతృప్తి, అహం లేకుండా పూర్తి తృప్తితో జీవితాన్ని ఆస్వాదించడం చిన్న పిల్లల లక్షణం'. అదే బాలకృష్ణ న్కైజం.

*(బాలకృష్ణ 50 వసంతాల నట ప్రయాణంపై వేడుక సందర్భంగా)*




### పైకి చెప్పుకోని వితరణశీలి..

బురదజల్లడమే పనిగా పెట్టుకున్న అల్పులు అలా కాలం దొర్లిస్తూ ఉండగానే మెజారిటీలు పెంచుకుంటూ ముచ్చటగా మూడోసారి హిందూపురం నుంచి శాసన సభ్యుడిగా గెలుపొందారు. తన తండ్రి ఆశయాల కొనసాగింపుగా తల్లిపేరుమీద ఏర్పాట్కైన బసవతారకం కేన్సర్ ఆసుపత్రి ఛ్కెర్మన్‌గా ఎందరో చిన్నారుల ప్రాణాలను నిలబెట్టి వారి గుండెల్లో దేవుడిగా నిలిచాడు. అసలు మాట్లాడడమే రాదని ట్రోలింగ్‌లకు గురైనవాడు "నేను మీకు తెలుసు, నా స్థానం మీ మనసు" అంటూ అనితర సాధ్యం అనేంతగా మెప్పించి దేశంలోనే అత్యంత ఆదరణ పొందిన టాక్‌షోగా తన "అన్‌స్టాపబుల్"ని నిలిపాడు. ఇప్పుడు క్లబ్‌లు, పబ్బులే కాదు, క్రికెట్ స్టేడియాల నుంచి విదేశాల్లోని యూనివర్సిటీల దాకా ఇప్పుడు మార్మోగుతున్న నినాదం జ్కె బాలయ్య. సినిమాల్లో బాలకృష్ణ గురించి ప్రస్తావించే సీన్లు పెట్టుకోవడం చిన్న సినిమాలకు నయా ట్రెండ్.







